




ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

మంగళవారం 6-1-2026 పేజీలు : 10

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కై దిక్సూచి అధికారులు

# సమన్వయముగా పని చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 ( ప్రజాజ్యోతి) :** దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జనగామ జిల్లా విద్యార్థుల ఆరోగ్య సమగ్రాభివృద్ధి దిశగా జరుగుతున్న దిక్సూచి కార్యక్రమం అమలుపై జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశ హాల్ లో సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్య అవగాహన, అనారోగ్య సమస్యల ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్ సేవలను ఒకే వేదికపై సమన్వయంతో అందించడమే దిక్సూచి కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. విద్య, ఆరోగ్య, సంక్షమ శాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. దిక్సూచి కార్యక్రమం ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం, పోషణ స్థితి, జీవనశైలి మార్పులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నరన్నారు. ఆర్.బి.ఎస్.కే,

3 లో..

9 లో..

## సీఎం క్రీడా పోటీలు నిర్వహణకు

# అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,జనవరి 5.** సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీ.ఎం క్రీడా కప్ పోటీలు నిర్వహణపై ఎంపీడీఓలు, ఎంఈఓలు, పిజికల్ డైరెక్టర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం క్రీడా పోటీలు గ్రామ స్థాయిలో ఈ నెల 17వ తేదీ 22వ తేదీ వరకు, మండల స్థాయిలో ఈ నెల 28 నుండి 31వ తేది వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10వ తేదీ నుండి 14వ తేది వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26వ తేదీ వరకునిర్వహించనున్నట్లు తెలిపారు.





**ఎల్కతుర్తి జనవరి 05 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన కలెక్టర్ హనుమకొండ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు.

మిగతా 6లో...

# ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

- ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో ఉండొద్దు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

# యాదవ మహాసభ మండల అధ్యక్షునిగా దోమల రాజయ్య యాదవ్



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 05:** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన దోమల రాజయ్య యాదవ్ యాదవమహాసభ గణపురం మండల అధ్యక్షునిగా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు జున్ను సదయ్య యాదవ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు రాజయ్య యాదవ్ గొల్ల కురుమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లో సమర్థుడు అని ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చే స్వభావం కలిగిన నాయకుడు రాజయ్య యాదవ్ సేవా భావం గుర్తించిన యాదవ మహాసభ జిల్లా కమిటీ గణపురం మండల అధ్యక్షులు గా నియమించారు సంఘాన్ని అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా రాజయ్య యాదవ్ మాట్లాడుతూ తనపై జిల్లా రాష్ట్ర కమిటీపెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతానన్నారు జిల్లా అధ్యక్షులు సదయ్య యాదవ్ కు రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవ ర్యాలీ: ట్రాఫిక్ నిబంధనల పట్ల విద్యార్థులకు అవగాహన



**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 5,** రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో భారీ రోడ్డు భద్రతా ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్ విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ తో కలిసి జిల్లా రవాణా అధికారి ( డిటిఓ ) మొహమ్మద్ సంధానీ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. ముఖ్య అంశాలు, కొత్త నిబంధనలపై అవగాహన:సమావేశంలో డీటీవో సంధానీ పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు: 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త రోడ్డు రవాణా చట్టాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనల ప్రకారం, ట్రాఫిక్ ఉల్లంఘనలకు జరిమానాలు భారీగా పెరిగాయని వివరించారు. ముఖ్యంగా హిట్ అండ్ రన్ కేసులలో కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం డ్రంక్ అండ్ డ్రైవ్: ప్రాణాలకు ముప్పని, మద్యం మత్తులో వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. గూడ్స్ వాహనాలలో ప్యాసింజర్స్ ప్రయాంచికూడదుగూడ్స్ వాహనాలలో ప్రయాణించి ఏదైనా అనుకోనినాక్ అవుతే ఇన్సూరెన్స్ వర్తించదు గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత:ప్రమాదం జరిగిన మొదటి గంటను :గోల్డెన్ అవర్: అంటారు. ఈ సమయంలో బాధితుడికి వైద్యం అందితే ప్రాణాలు నిలిచే అవకాశం 80% పైగా ఉంటుంది. ప్రమాదం జరిగినప్పుడు భయపడి పారిపోకుండా బాధితులను వెంటనే ఆసుపత్రికి చేర్చడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రంరోడ్డు ప్రమాద బాధితులను అత్యవసర సమయంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారిని గుడ్ సమారిటన్ గా గుర్తిస్తారు. కేంద్ర రవాణా శాఖ నిబంధనల ప్రకారం, ఇలా ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రూ. 25,000 నగదు తో పాటు ప్రశంసా పత్రం అందజేస్తుంది. ఒకే వ్యక్తి ఏడాదిలో ఎన్ని సార్లైనా ఇలాంటి సహాయం చేయవచ్చు, ప్రతిసారీ ప్రభుత్వం వారికి బహుమతిని అందజేస్తుంది అని తెలిపారు మానవహారంర్యాలీ అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు రవాణా శాఖ అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు కలిసి ప్రధాన కూడలి వద్ద మానవహారం ఏర్పడ్డారు. రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేస్తూ, :రోడ్డు నియమాలు పాటిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం అనే నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, రవాణా శాఖ సుందర్ లాల్, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**- రిటైర్మెంట్ ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలి**

**- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్**




**వరంగల్ సిటీ, జనవరి 05(ప్రజాజ్యోతి):** 2024 సంవత్సరం నుండి ఉద్యోగవిరమణ పొందిన ఉపాధ్యాయుల, ఉద్యోగుల పెన్షనరీ ప్రయోజనాల విడుదల కోసం సోమవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఉదయం ఇంటివద్దనే అరెస్టులు చేయడాన్ని మరియు పోలీసు స్టేషన్ లో బైండోవర్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ అన్నారు. సోమవారం నగరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న ఆర్థిక బిల్లులను విడుదల చేయకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలకు పిలుపునిచ్చిన రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల్ను ఉద్యోగులను కడారి భోగేశ్వర్ ను శ్రీధర్ల ధర్మేంద్ర ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఉటుకూరి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ వీరస్వామి లు ఖండించారు. వారిని వెంటనే పోలీస్ స్టేషన్ ల నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగులో ఉన్న బిల్లులను, డీఏలను విడుదల చేయాలని కోరారు.

# పలు గ్రామాల్లో పరామర్శ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 5,** మండలంలోని జడలపేట, నవాబ్ పేట చిట్యాల గ్రామాలకు చెందిన పలువురిని సోమవారం మాజీ ఎమ్మెల్యే కంఢ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. కంచర్ల కేశవ రెడ్డి,పాకాల రమణమ్మ , చింతనిప్పుల లచ్చుమ్మ, కట్ల రాజమ్మ ఇటీవల మృతి చెందారు, వారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన భైరం భద్రయ్య,నవాబ్ పేటగ్రామానికి చెందిన అనగాని రమేష్ తాటిచెట్టు మీద నుండి కిందపడి గాయపడగా వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల విభజన సక్రమంగా జరగలేదు

**- ఒకే వార్డులో డబుల్ ఓట్లు ఎలా ఉన్నాయి**

**- కమిషనర్ ను ప్రశ్నించిన వివిధ పార్టీల నాయకులు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**మున్సిపాలిటీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నవేళ ఓటరు జాబితాలో దొర్లిన తప్పులపై మున్సిపల్ కమిషనర్ సంపత్ ను వివిధ పార్టీల నాయకులు ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ములుగులోని గాంధీ విగ్రహం సమీప హాల్ లో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులతో జరిగిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. ఓటరు లిస్ట్ పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తెలుపాలని సూచించారు. అయితే కొన్ని వార్డుల్లో డబుల్ ఓట్లు నమోదై ఉన్నాయని,వాటిని ఎప్పుడు సరిచేస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన ములుగులో బండారు పల్లి,జీవంతరావుపల్లి వార్డులను కలుపగా వార్డుల విభజన ఎందుకు సక్రమంగా చేయలేదని ప్రశ్నించారు. జీవంతరావుపల్లి జిపి నుండి ములుగులోని పాల్ సాబ్ పల్లి తదితర ప్రాంతాల అనంతరం మళ్లీ బండారుపల్లిని కలుపుతూ వార్డుల విభజన చేశారని,ఈ విధానం సరికాదని బిఆర్ఎస్,బిజెపి నాయకులు ప్రశ్నించారు. అయితే ఈ విషయంపై మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు వద్ద మీటింగ్ ఉందని,ఆ సందర్భంలో చర్చించు దామని తెలిపారు. ఏవైనా అభ్యంతరాలుంటే రాత పూర్వకంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్,బిజెపి తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఎస్పీని కలిసిన ఎపిపి శంకర్

**ములుగు జనవరి 05 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ప్రిన్సిపల్ జెఎంఎఫ్ సి కోర్టు కమ్ జెజెబి కోర్టు ం అదనపు జేఎంఎఫ్ సి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా .శంకర్ బాధ్యతలు స్వీకరించారు. కాగా సోమవారం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ .శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కై దిక్సూచి అధికారులు సమన్వయముగా పని చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 ( ప్రజాజ్యోతి) :** దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జనగామ జిల్లా విద్యార్థుల ఆరోగ్య సమగ్రాభివృద్ధి దిశగా జరుగుతున్న దిక్సూచి కార్యక్రమం అమలుపై జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశ హాల్ లో సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్య అవగాహన, అనారోగ్య సమస్యల ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్ సేవలను ఒకే వేదికపై సమన్వయంతో అందించడమే దిక్సూచి కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. విద్య, ఆరోగ్య, సంక్షమ శాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. దిక్సూచి కార్యక్రమం ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం, పోషణ స్థితి, జీవనశైలి మార్పులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నరన్నారు. ఆర్.బి.ఎస్.కే, పీహెచ్సీ లు ఇతర ఆరోగ్య విభాగాల సేవలను విద్యాసంస్థలతో అనుసంధానం చేసి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. దిక్సూచి కార్యక్రమం ద్వారా మొత్తం 15,193 విద్యార్థులకు గాను 14478 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డ్స్ ఇచ్చారని. ఇందులో 1210 మందికి జనగామ ప్రభుత్వ ఆసుపత్రి కి రెఫెర్ చేయడం జరిగిందన్నారు. ఈ నెల 12 వ తేదీ లోగ మిగిలిన విద్యార్థులందరికి హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, ప్రతిరోజు విద్యా సంస్థలలో విధిగా ఉదయం సాయంత్రం 15 నిముషాలు అనేమియా పీరియడ్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్యం హెల్త్ కార్డుల జారీపై చర్చించాలని అలాగే విద్యార్థుల హెల్త్ కార్డులను తల్లిదండ్రులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మందులను స్టాక్ ఎంట్రీ చేయాలని విద్యార్థులకు అందించే మందుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహించి సమస్యలు గుర్తించి చికిత్స చేపట్టాలని తధానుగుణంగా మందులు అందించాలని తెలిపారు. ఆరోగ్యవిద్యాశాఖ దిక్సూచి పథకాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. విద్యార్థులను రోగాల బారిన పడకుండా టీచర్స్ బాధ్యతగా తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అందుకు తాజా కూరగాయలను వినియోగించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మరో మూడు నెలల్లో పూర్తిస్థాయిలో పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా..మల్లికార్జున రావు, సంబంధిత జిల్లా సంక్షమ అధికారులు, డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ లు, పి.ఓ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్.బి.ఎస్.కే వైద్యాధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రీమెట్రిక్ హాస్టళ్ల వార్డెన్లు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర కిసాన్ సంఘం అధ్య క్షులు అవినాష్ రెడ్డిని కలసిన పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు



**పాలకుర్తి జనవరి05/ ప్రజా జ్యోతి /** తెలంగాణ రాష్ట్ర కిసాన్ సంఘం అధ్యక్షులు అవినీష్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లకావతి ధనవంతిని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవిలో పాలకుర్తి నాయకులు అడ్డూరి రవీందర్ రావుకు ప్రముఖ స్థానం కల్పించాలని సోమవారం వారికి దరఖాస్తు అందచేసినారు. ఈ కార్యక్ర మములో డా. లక్ష్మనారాయణ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

# మూడవ ప్రపంచ తెలుగు మహాసభ లలో కవి మాన్యపు బుజేందర్ కు సన్మానం




**పాలకుర్తి జనవరి 05/ ప్రజజ్యోతి/** ప్రపంచ తెలుగు మూడవ మహాసభలలో బమ్మెర కవి పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ ను ఆంధ్ర సారస్వతా పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు అమరావతి నగరంలో జనవరి 3,4,5 తేదీలలో జరుగుతున్న 3 వ ప్రపంచ తెలుగు మహా సభలలో పాల్గొన్న బమ్మెర గ్రామ కవి,కళాకారుడు మాన్యపు భుజేందర్ ను సోమవారం తెలుగు భాషను బ్రతికించు కుందాం అనే శీర్షికతో ఆంధ్ర సరస్వతా పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కవి సమ్మేళన నిర్వాహకులు కొల్లూరి, రమావతి, కలిమి శ్రీ, ఉమామహేశ్వరరావు, వేమన, శ్రీమన్నారాయణ,వీరాస్వామి, ఘనంగా సన్మానించి, సత్కారంతో, ప్రశంశాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి చక్రవాదనుల రెడ్డప్ప, సమన్వయకర్త రామచంద్ర రాజు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతిరాజు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల( గద్దర్ ), నన్నపనేని రాజకుమారి, మాడుగుల నాగపని శర్మ, జస్టిస్ రమణ, జేడీ లక్ష్మనారాయణ, గుంటూరు మేయర్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నిమ్మల రామానాయుడు, ఏపీ సాంస్కృతిక సారథి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలలో కేజీబీవీ ఉపాధ్యాయులు




**కన్నాయిగూడెం జనవరి 05 (ప్రజాజ్యోతి):** కన్నాయిగూడెం మండల కేంద్రంలో పిఆర్ టియు తెలంగాణ జిల్లా శాఖ కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారి సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టీయు తెలంగాణ అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ మాట్లాడుతూ..ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న కేజిబివి ఉపాధ్యాయులకు శ్రమకు తగిన వేతనం లేదని, శ్రమ దోపిడి జరుగుతుందని, వారికి మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని,కేర్ టేకర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు.సమ్మె కాలంలో ఇవ్వాల్సిన వేతనాలు విడుదల చేయాలని,గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయులకు ఆరు నెలలుగా వేతనాలు రాక ఆవేదన చెందుతున్నారని,వెంటనే విడుదల చేసి కేజీబీవీ ఉపాధ్యాయులకు శ్రమకు తగ్గ వేతనం కల్పించి,పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అమిరిశెట్టి సారంగపాణి,జిల్లా ప్రచార కార్యదర్శి పులి రామేశ్వరం,జిల్లా ఉపాధ్యక్షులు దయరాజు రమేష్,వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి బి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 05: .** గణపురం మండల కేంద్రంలో వలసలు నివారించేందుకు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కట్కూరి రాధిక- శ్రీనివాస్. ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఫీల్డ్ ఛానల్ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సకాలంలో వచ్చి కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలు ఐరిష్ విధానంలో హాజరుకావాలని ప్రతిరోజు రెండు పర్యాయాలు హాజరు ఉంటుందని, తెలిపారు. ఉపాధి పనిచేసే వారికి ప్రతిరోజు వేతనం 307 రూపాయలు కూలి పడే విధంగా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి కి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్. ఈసీ రాజు టెక్నికల్ అసిస్టెంట్. సంపత్ రైతులు. సిరిగినేని బాబురావు , తడక సాంబయ్య , వైనాల వెంకటేశ్వర్లు యువజన నాయకులు మచ్చిక రక్షత్. శివ , రావుల సురేష్ పాల్గొన్నారు.



# ప్రజావాణిలో స్వీకరించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని వివిధ ప్రాంతాలఅబశ్రీశ్రీ ప్రజలు ప్రజావాణిలో పలు సమస్యలపై అందచేసిన ఆర్జీలపై అధికారులు వెంటఅబశ్రీశ్రీనే స్పందించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలేం లు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కఅబశ్రీశ్రీలెక్టఅబశ్రీశ్రీర్‌లు మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను జిల్లా అధికారులుక్షణ్ణంగాపరిశీలించి,వెంటఅబశ్రీశ్రీనేపరిష్కరించేందుక ు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వీకఅబశ్రీశ్రీరించిన దఅబశ్రీశ్రీరఅబశ్రీశ్రీఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి, సంబంధిత అధికారులఅబశ్రీశ్రీకు అందఅబశ్రీశ్రీజేశారు. స్వీకరించిన ఫిర్యాదులఅబశ్రీశ్రీకు అత్యంతఅబశ్రీశ్రీ ప్రాధాన్యత ఇస్తూ పరిష్కరించాలని, గ్రీవెన్స్ లో వచ్చిన దఅబశ్రీశ్రీరఅబశ్రీశ్రీఖాస్తులఅబశ్రీశ్రీను పరిశీలించి,



అవఅబశ్రీశ్రీరఅబశ్రీశ్రీమైతే క్షేత్రఅబశ్రీశ్రీస్థాయిలో పఅబశ్రీశ్రీ-ర్యఅబశ్రీశ్రీటించి, త్వఅబశ్రీశ్రీరితగతిన పరిష్కరించాలన్నారు, పెండింగ్ లో ఉన్న అర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించి, సంబంధిత వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలని ఆయన తెలిపారు, ఈ ప్రజావాణిలో మొత్తం 69 ఆర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూలు బస్సులను తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా జనగామ రవాణాశాఖ వారి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని పలు ప్రైవేట్ స్కూల్ బస్సులను రవాణా శాఖ అధికారులు సోమవారం తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను డ్రైవర్ కు సంబంధించిన లైసెన్స్ లను తనిఖీ చేసి స్కూల్ యాజమాన్యాలకు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఎమ్.వి.ఐ లు మహేష్ గౌడ్, శ్వేత కార్యాలయ




సిబ్బంది పాల్గొన్నారు.

# మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకున్న దివ్యాంగులు యుడిఐడి సదరం క్యాంపుకు హాజరుకావాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** జనగాం జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవలో యూడిఐడి వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈనెల 7వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం 7, 9, 19, 20, 21, 22, 28 వతేదీలలో ఆర్థో, దృష్టి , వినికిడి లోపం, మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్ లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు. కొత్తవి136ఉండగా, రెన్యూవల్ 109 ఉన్నాయని మొత్తంగా 245 మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్ కు మీ సేవలో రూ.35 లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫైట్ లో 40 శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్ కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీసేవ రసీదు తో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు.

# బోరు బావికి మరమ్మతులు చేయించిన సర్పంచ్ పల్నాటి మూర్తి

**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, గ్రామస్థులు**

**నల్లబెల్లి, జనవరి 5 ( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలం కన్నరావుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తాగునీటి కష్టాలకు తెరపడింది. గత కొంతకాలంగా పాఠశాల ఆవరణలోని చేతి పంపు (బోరింగ్) మరమ్మతుకు గురై నిరుపయోగంగా మారడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ పల్నాటి మూర్తి తక్షణమే స్పందించి, సొంత చొరవతో సోమవారం మరమ్మతు పనులు చేయించారు.గత కొన్ని ఏళ్లుగా ఈ చేతి పంపు పనిచేయకపోవడంతో విద్యార్థులు తాగునీటి కోసం బయటకు వెళ్లాల్సి వచ్చేది. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న సర్పంచ్, సాంకేతిక సిబ్బందిని పిలిపించి యుద్ధప్రతిపాదికన మరమ్మతులు పూర్తి చేయించారు. ప్రస్తుతం బోరింగ్ నుంచి నీరు ధారాళంగా వస్తుండటంతో పాఠశాల అవసరాలతో పాటు, పరిసర ప్రాంత ప్రజల నీటి ఇబ్బందులు



కూడా తీరాయి.తమ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ పల్నాటి మూర్తికి పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన పరీక్ష కేంద్రాలను ముందస్తుగా పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి,వ్ జనవరి 05 (ప్రజాజ్యోతి) :** నీట్ పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నీట్ పరీక్షలు 2026 నిర్వాహణపై సమన్వయ సమావేశం డిసిపి రాజమహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ పరీక్షకై జిల్లాలో( 2 సెంటర్లు) ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ ను కేటాయించగా అందులో మొత్తం సుమారు 650 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. మే -2026 సంవత్సరంలో నీట్ పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు, ఆటంకాలు రాకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి, సజావుగా పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముందస్తుగా పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు, ఈ సమావేశంలో ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్_. శ్రీనివాస్, విద్యాశాఖ అధికారులు సత్యమూర్తి, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర నేపథ్యంలో రహదారి ఆక్రమణ దుకాణాల తొలగింపు

**- ఎస్పీ,కలెక్టర్ సమన్వయ చర్యలు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మేడారం శ్రీ సమ్మక్క- సారలమ్మ మహా జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో రహదారిలో రోడ్ ఆక్రమణ చేసి ఏర్పాటు చేసిన దుకాణాలను రహదారి నుంచి 12 అడుగుల దూరంలో తమ అసలు (నిర్ణీత) స్థానాలకు వెనక్కి మార్చే కార్యక్రమాన్ని సోమవారం రాత్రి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.జిల్లా పోలీసు అధికారి కేకన్ సుధీర్ రామనాథ్ లు చేపట్టారు.అధికారులు వ్యాపారులతో సౌమ్యంగా మర్యాద పూర్వకంగా మాట్లాడి, మేడారం జాతర సమయంలో ఏర్పడే విపరీతమైన జనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపడుతున్నామని వివరించారు.భక్తుల సురక్షత రాకపోకలు, వాహనాలు సాఫీగా నడిచేలా, భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నందున సాఫీగా నడిచేలా ఉండేందుకే ఈ చర్యలు తీసుకున్నామని తెలియజేశారు.వ్యాపారులు అధికారుల సూచనలను అర్థంచేసుకొని సహకరించడంతో రహదారి విస్తరణ సక్రమంగా జరిగి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్గం సుగమమైంది.దీనిపై ఎస్పీ స్థానిక పోలీస్ అధికారులకు రోడ్డు ఆక్రమణకు గురికాకుండా నిరంతరం తనిఖీ చేసేలా చర్యలు చేపడుతూ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి, ఓఎస్డీ,ఆర్డీఓ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలనీ కోరుతూ బీజేపీ ఆధ్వర్యం లో మహా ధర్నా

**హిందువుల పక్షన నిలబడి కొట్లాడిన మహనీయుడు చత్రపతి శివాజీ**

**దుండగులను సృష్టించకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఏసిపి ఆఫీస్ ను ముట్టడిస్తాం**

**లేగ రామ్మోహన్ రెడ్డిరాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు**

**రాయపర్తి జనవరీ 5 ప్రజా జ్యోతిః**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం భంధనపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసి కాల్చి బూడిద చేయడానికి యత్నించిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాయపర్తి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పై ధర్నా నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొగలాయిల పాలనలో చిత్రహింసలకు గురి అయి మాన ప్రాణాలను బలిదానం చేసిన హిందువులకు నేనున్నాను అంటూ హిందువుల పక్షన నిలబడి కొట్లాడి మొగలాయిలను తరిమి కొట్టి యావత్ హిందూ సమాజానికి అండగా ఉండి వీరోచిత పోరాటం చేసిన యోధుడు ఛత్రపతి శివాజీ అని, హిందువుల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఛత్రపతి శివాజీ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న గ్రామస్తులు ఆయన స్ఫూర్తి ని,ఆయన వీరోచిత పోరాట గాధలను రాబోయే తరాలకు తెలియజేసి యువతలో, విద్యార్థులలో నరనరాన దేశభక్తిని పెంచే విధంగా శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొంత మంది దుండగులను అర్ధరాత్రి విగ్రహాన్ని ద్వంసం చేసి కాల్చి బూడిద చేయడానికి యత్నించడం చాలా దురదృష్టకరమైన సంఘటన అని,ఈఘటన పై పోలీసులు వెంటనే విచారణ జరిపి ఘటనకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షంచాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏసీపి ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు హిందువులను పెద్ద ఎత్తున సంఘటితం చేసి పోరాటం చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ వడ్లకొండ రవి కనగంటి కృష్ణారెడ్డి రావుల అనిల్ మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు, మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ తొర్రూర్ రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు మండల ఉపాధ్యక్షులు చిర నాగరాజు గోరంట్ల ప్రభాకర్ పెద్దోజు వీరబ్రహ్మం మునవతు భద్ర నాయక్, మండల కార్యదర్శి కొంగ అశోక్ మందపురి రాజశేఖర్ యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్, బిజెపి మండల నాయకులు సురేష్ నాయక్ యువమోర్చ నాయకులు రాకేష్ ,జక్కుల సందీప్, దామోదర్ రాకేష్ సిద్దు, బండారి దినేష్ ,తదితరులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయపర్తి సర్పంచ్ , సర్పంచ్ లను సన్మానించిన మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్

**రాయపర్తి జనవరి 5 ప్రజా జ్యోతిః**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని రాయపర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా భారీ మెజార్టీతో ఎన్నికైన సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి మరియు ఉప సర్పంచ్ మచ్చ రమేష్ ను సోమవారం మండల విద్యాశాఖ అధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ మరియుమండలవిద్యాశాఖసిబ్బందిగ్రామపంచాయతీకార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన పథకంపై సి.ఎన్.ఓ తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్

**జిల్లాను పీ.ఎం.డి.డి.కే.వై అమలులో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** ప్రధాన్ మంత్రి ధన్ ధాన్య యోజన అమలు పై కేంద్ర ప్రభుత్వం నియమించిన సెంట్రల్ నోడల్ ఆఫీసర్ పురుషార్ధ ఐఏఎస్, జాయింట్ సెక్రటరీ సోమవారం వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా ఎంపిక అయిన జిల్లాల కలెక్టర్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గతం లో రూపొందించిన 6 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయిలో లక్ష్యల సాధనపై సమీక్ష జరిపారు. పథకంలో నిర్దేశించుకున్న లక్ష్యలు అనగా పంటల ఉత్పాదకత పెంపొందించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల అవలంబన, రైతులకు సులభతరంగా ఋణ సహాయం అందించడం, ప్రత్యామ్నాయ పంటల సాగు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల అభివృద్ధి , మేలైన నీటి యాజమాన్యం, వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి గురించి చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను పీ.ఎం.డి.డి.కే.వై అమలులో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి లక్ష్యలను చేరుకోవాలని ఆదేశించారు. మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు క్షత్రస్థాయిలో పర్యటించి పూర్తి సమాచారంతో నివేదికలను సమర్పించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యలను సాధించేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తదుపరి సమీక్షకు సాధించిన ప్రగతి లక్ష్యలను పూర్తిస్థాయి వివరాలు సమర్పించాలని అన్నారు. మత్స్యశాఖ, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులు పథకం అమలు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార విభాగం, భూగర్భ జలాలు, పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖలు, నాబార్డ్ ఏటీఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఇతర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఘనంగా సన్మానం**

**ఈదులకంటి రవీందర్ రెడ్డి**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**రాయపర్తి జనవరి 5 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంకొండాపురం,ఊకల్ ఘ టికల్, గ్రామాలలో నూతన సర్పంచులను సోమవారం సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాయపర్తి మండలం,కొండాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేందర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో.. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించి,నూతన సర్పంచ్ గా ఎన్నికైన కనుకుంట్ల మంజుల-అశోక్ ని ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం ఊకల్ గ్రామపార్టీ అధ్యక్షుడు బూడిద రవిఆధ్వర్యంల లో ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,మరియు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లాలి-హరి సింగ్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపీనారూ.అనంతరం గట్టికల్ గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన చెవ్వ హేమలత కాశీనాథశీ దంపతులను ఘనంగాసన్మానించి,శుభాకాంక్షలు తెలిపి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్,వర్ధణపేట ఏ ఎం సీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారేడ్డి,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుదీర్ రేడ్డి, మహబూబ్ నగర్ సర్పంచ్ పెండ్లి మహేందర్ రేడ్డి,మండల ముఖ్య నాయకులు రెశీటలా గోవర్ధన్ రేడ్డి,నంగునూరి అశోక్ కుమార్,మాందాటి సుదర్శన్ రెడ్డి మండల పార్టీ ఉపాధక్షుడు వల్లపు కుమార్,ఏనగందుల మురళి,చినపాక ఎల్లయ్య నాయకులు ఐ రేడ్డి ఎల్లా రెడ్డీ, ఎండి ఉస్మాన్, పాల్వంచ కోటేశ్వరరావు,నరసింహుల రామ్మూర్తి,డీజె శ్రీను,కదిర్,పాల శ్రీను,హరినాథ్, వెంకటరాజ్యం, దర్గయ్య, బిక్షపతి,లి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ

**లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్, రెడింగ్టన్ ఫౌండేషన్ ( కోల్ట్) సహకారం ట్రైనింగ్ లో చేరిన 31 మంది యువత**

**మూడు నెలల ఉచిత వసతి తో కూడిన శిక్షణ**

**అనంతరం మంచి కంపెనీ లో జాబ్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 (ప్రజాజ్యోతి) ::**

జనగాం జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ తో లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్ , రెడింగ్టన్ ఫౌండేషన్ (కొల్ట్) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన విషయం విధితమే. దీనిలో సెలెక్ట్ అయిన 31 మంది యువతీ యువకులు హైదరాబాదులోని విద్యానగర్ నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో సోమవారం శిక్షణలో చేరడం జరిగింది. వీరికి మూడు నెలల ఉచిత వసతి తో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ అనంతరం పేరొందిన బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఉద్యోగ సమయంలో వీరికి నెలకు దాదాపుగా 15 వేల నుండి 18 వేల రూపాయలు వేతనం లభించును. ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని యువత వారి జీవితాల్లో స్థిరపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.



# ఎమ్మెల్యే హామీ నెరవేరేనా..

**శాయంపేట జనవరి 5 ప్రజా జ్యోతి :**
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇచ్చిన మాట కోసం రెండేళ్లుగా గుడిసేవాసులు ఎదురుచూస్తున్నారని బి ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతి కుమార్ గుర్తుకు చేశారు. సోమవారం మండల కేంద్రంలో బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో క్రాంతికుమార్ మాట్లాడుతూ శాయంపేట మండలం పెద్దకోడెపాక శివారులోని 633 సర్వే నెంబలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు గుడిసెలు వేసి రెండు సంవత్సరాలు గడిచిపోయిందని శాసనసభ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆనాడు గుడిసేవాసుల దగ్గరకి వచ్చి నన్ను గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఉన్న ప్రకృతిని నాశనం చేస్తున్న మరియు విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా ఉన్న క్వారీలను తక్షణమే మూసివేస్తానని, అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు సర్వేనెంబర్ 633 పెద్దకోడపాక గ్రామ శివారులో వేసుకున్నటువంటి గుడిసెలకు శాశ్వత పట్టాలు కల్పించి, పక్కా గృహాలు నిర్మించి ఇస్తానని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గుడిసె వాసులకు ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగకపోవడం వారికి కనీస వసతులు కల్పించకుండా



పట్టించుకోకపోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెండో విడత ఇందిరమ్మ ఇల్లు ఎంపికలో భాగంగా ఇక్కడ ఉన్నటువంటి నిరుపేదల్ని గుర్తించి ఈ సర్వే నెంబర్ ని గుర్తించి శాశ్వత పట్టాలు కల్పించి అందరికీ ఇక్కడ గృహాలు నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలు ఇక్కడే జీవనం కొనసాగిస్తూ కనీస వసతులు లేకుండా బిక్కుబిక్కుమంటు నివాసం ఉంటున్నారు, కాబట్టి తక్షణమే ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం మాట నిలుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ నాయకులు మోగ్గం సుమన్,మారపల్లి విజయ్ కుమార్, మారపెల్లి సుధాకర్, అల్లే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

**- ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో ఉండొద్దు - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఎల్కతుర్తి జనవరి 05 (ప్రజా జ్యోతి)**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన కలెక్టర్ హనుమకొండ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులను సత్వర చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుల పరిష్కార స్వభావాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. రిమార్కులు లేకుండా దరఖాస్తులను క్లోజ్ చేయరాదన్నారు. అర్జీలు అధికశాతం పెండింగ్‌లో ఉన్న తహశీల్దార్లు, గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలు పరిష్కానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు తనిఖీ సందర్భంగా



అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను,సందర్శించాలన్నారు. అదేవిధంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో అతి తక్కువ శాతంగా ఉందని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టిసారించి బిఎల్ఓలు, ఆర్డీలు డోర్టు డోర్ వెళ్లి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంను వేగవంతంకు చర్యలు చేపట్టానలన్నారు. నలభై సంవత్సరముల పైబడిన, నలభై సంవత్సరముల లోపు వయస్సు కలిగిన వారి కుటుంబ సభ్యుల వివరాలతో 2002 ఓటర్ల జాబితా 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 153 వినతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ లో మహిళా సమైక్య భవనమునకు భూమి పూజ

**భావన నిర్మాణానికి రూ 10 లక్షలు మంజూరు**

**కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన సర్పంచ్ అంబాల రాజు**

**ఎల్కతుర్తి జనవరి 05 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండలం ఇంద్ర నగర్ గ్రామంలో మహిళ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంబాల రాజు ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజు మాట్లాడుతూ, మహిళ సమైక్య భవనం ద్వారా గ్రామంలోని మహిళలకు అభివృద్ధి అవకాశాలు మరింత మెరుగవుతాయని



మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరే లావణ్య, రవీందర్, వార్డు సభ్యులు కడారి సుధాకర్, నక్క రాకేష్, కడారి విమేజా, గ్రామపంచాయతీ కార్యదర్శి గబ్బెట స్వామి, కోరే ఐలుమల్లు, ఇద్దయ్య, కోరే కుమార్, గొర్రె శ్యామల, స్వప్న, రాధా, కొమురమ్మ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సూరారం ఆటో యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

**ఆటో కార్మికుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యం**

**ఆటో యూనియన్ కమిటీ అధ్యక్షుడు మోటం చంద్రమౌళి గౌరవ అధ్యక్షుడిగా హింగే భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నిక**



**ఎల్కతుర్తి జనవరి 05 (ప్రజా జ్యోతి)**
గ్రామంలో ఆటో కార్మికుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఆటో యూనియన్ నూతన కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మోటం చంద్రమౌళి గౌరవ అధ్యక్షుడిగా హింగే భాస్కర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా బుగ్గ తిరుపతిని, కార్యదర్శిగా వేముల రమేష్ ను, కోశాధికారిగా గద్దం రమేష్ ను, ప్రచార కార్యదర్శిగా ఇమ్రాన్ ను, నియమించారు. కమిటీ సభ్యులుగా చల్లూరి సదానందం, గాజుల భాస్కర్, చల్లూరి వేణు, సంపత్, అజ్జు, సురేష్, మహేందర్, వెంకటేష్, తదితరులు ఎంపికయ్యారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మోటం చంద్రమౌళి మాట్లాడుతూ, ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూనియన్ తరఫున పోరాటం చేస్తామని ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గౌరవ అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ, యూనియన్ ను మరింత బలోపేతం చేసి ఆటో కార్మికుల మధ్య ఐక్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కమిటీ సమిష్టిగా పనిచేస్తూ ఆటో కార్మికులకు అండగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో ఆటో కార్మికులు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గోదాసి చిన్న పుట్టినరోజు వేడుకలు

**హనుమకొండ జనవరి 05(ప్రజా జ్యోతి)**



కాంగ్రెస్ సీనియర్ యూత్ యకులు గోదాసి చిన్న పుట్టినరోజు సందర్భంగా 16 వ డివిజన్, గరీబ్ నగర్ లో మెగా హెల్త్ క్యాంప్ గోదాసి చిన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది. మెగా హెల్త్ క్యాంపులో లక్ష్మ గణపతి ఐ కేర్ హాస్పిటల్ ,శ్రీ సుస్మిత డెంటల్ క్లినిక్, అంబేద్కర్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ ల ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి పై వైద్యులు టెస్టులు చేయడం జరిగినది ఇట్టి మెగా హెల్త్ క్యాంపులో దాదాపు గా 400 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది.ఇందులో దాదాపు 100 మందికి కంటికి సంబంధించిన సమస్యలు ఉన్నట్టు గుర్తించిన డాక్టర్లు హైదరాబాద్ కి తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చికిత్స చేస్తాము అని తెలియజేసారు. 50 మంది కి దంతాల సమస్య ఉంటే అక్కడికక్కడే సంబంధిత మెడిసిన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జనరల్ ఓపి ద్వారా వచ్చిన ప్రతి ఒక్కరికి టెస్టులు చేసి ఫ్రీగా మందులు ఇవ్వడం జరిగినది. ఇంతటి సేవా చేసినందుకు పుట్టినరోజు న గోదాసి చిన్న కు ప్రజలు, డాక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. గోదాసి మిత్రమాండలి, తన అభిమానులు అందరూ గజమాలతో సత్కరించి అంబేద్కర్ మేమెంటో తో గౌరవించడం జరిగినది. అదేవిధంగా జాన్ పాక, ధర్మారం గ్రామ లలో కేక్ కట్ చేసి , పండ్లు పంపిణీ చేయడం జరిగినది , ఇట్టి కార్యక్రమంలో గరీబ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరపూ సారన్న , ఇందిరమ్మ సమితి సభ్యులు చెక్క రమేష్, గోదాసి వీరేశం ,శివరాత్రి సురేష్ , శివరాత్రి శేఖర్, సంజు, జీకే రాజ్ కుమార్, వద్దూరి సాయి, ధర్మారం గ్రామ అధ్యక్షుడు జన్ను రాజు , నూర్జహాన్, శివ పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ వన్‌లో గర్భిణీ స్త్రీలకు సూచనలు

## అంగన్వాడి టీచర్ అంబాల విజయ



**ఎల్కతుర్తి జనవరి 05 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం వన్ సెంటర్లో ఏ ఎల్ ఎం సి సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య హాజరై మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రంలో జరిగే కార్యక్రమాలు అక్షయపాత్ర భోజనం బాలామృతం, కోడిగుడ్లు సకాలంలో అందుతున్నాయా, తల్లిదండ్రులు అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న నా దృష్టికి మీరు తీసుకురావాలని కోరారు అలాగే ఐదు సంవత్సరాల పిల్లలను బరువు తీసే విధానాన్ని కూడా తెలుసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్ విజయను అభినందించారు. అంగన్వాడి వన్ సెంటర్ బాగుంది ప్రతిరోజు చేసే కార్యక్రమాలు బాగున్నాయని చాలా సంతోషం వ్యక్తం చేశారు. గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. తదుపరి అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం ఎంఈఓ చదువుల సత్యనారాయణ వారిచే జరపనైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య ఉప సర్పంచ్ గొడిశాల రాజు, వార్డు మెంబర్లు, శనిగరపు సాహూ, ఎస్ సరూప, నాంపల్లి మమత, కమిటీ సభ్యులు రూప, జమున, కావ్య, డి. లావణ్య, సుమలత, రమాదేవి, అనూష, శ్రావణి, గర్భిణీ స్త్రీలు తల్లులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

# తప్పిన పెను ప్రమాదం

## డీసీఎం బోల్తా



**భీమదేవరపల్లి: జనవరి 5 (ప్రజా జ్యోతి)**
భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ శివారు హైవే రోడ్డుపై ఫ్లిప్కార్ట్ చెందిన ట్రాన్స్పోర్ట్ లారీ ప్రమాదానికి గురైంది. హనుమకొండ నుంచి హుస్నాబాద్ సరుకులు తరలిస్తున్న సమయంలో డ్రైవర్ నిద్రమత్తు నిర్లక్ష్యంతో లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న వరి కొయ్యల్లోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ప్రమాదానికి గురైన వాహనం నెంబర్ యా12 ఖూ 5944. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సంఘటన స్థలానికి చేరుకున్న ముల్కనూర్ ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వీరభద్ర స్వామి జాతర సమీక్ష సమావేశం

- పాల్గొన్న కలెక్టర్ స్నేహ శబరీష్
- రెండు రోజుల్లో జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలి
- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్



**భీమదేవరపల్లి: జనవరి 5 (ప్రజా జ్యోతి)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి వారిని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ దర్శించుకొని గుమ్మడికాయ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఈనెల 10వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. బ్రహ్మోత్సవాల సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చెయ్యాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. జాతర ఏర్పాట్ల విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ ఎప్పటికప్పుడు సమీక్షస్తున్నారని తెలియజేశారు. రోడ్ల పనుల విషయంలో అధికారులపై, శానిటేషన్ తదితర అంశాలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతర పనులను రెండు రోజుల్లో పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొత్తకొండ గ్రామ సర్పంచ్ రమా రమేష్, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, జిల్లా వైద్య అధికారి అప్పయ్య, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి, విద్యుత్ శాఖ జిల్లా అధికారులు, విద్యుత్ ఏడి రాజేశ్వరరావు, భీమదేవరపల్లి ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ముల్కనూర్ ఎస్సై రాజు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిఆర్‌టీయు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాజ్యోతి న్యూస్ నర్మెట్ట**



నర్మెట్ట MRC PRTU TS 2026 క్యాలెండర్ ను ఎంఈఓ ఐలయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నర్మెట్ట అధ్యక్షులు కేశవపట్నం మధుసూదన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయ చారి కాంప్లెక్స్ ఎవి నీలం వేణు ,కీర్తి రమేష్ గారు రాష్ట్ర బాధ్యులు కేశవరావు, నర్సిరెడ్డి ,వేణుకుమార్ పీఆర్టీయూ జిల్లా,మండల బాధ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణపురం మండల కేంద్రంలో ఆలయాల నిర్మాణాల కోసం స్థల పరిశీలన



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 05**
గణపురం మండలం కేంద్రంలో గ్రామంలో గ్రామదేవతల ఆలయాల నిర్మాణం కోసం భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో సోమవారం స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం గతంలోనే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా 50 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేయగా పూర్తిస్థాయి ఆలయ నిర్మాణం కొరకు శిల్పి వెంకటేశ్వర్లు ఆలయ నిర్మాణ నమూనాలను తెలియపరుస్తూ స్థల పరిశీలన చేశారు. అనంతరం గణప సముద్రం సరస్సు కట్టపై ఉన్న దక్షణముఖ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం కొరకు కోటి రూపాయలు అదేవిధంగా గ్రామ పోచమ్మ తల్లి బీరప్ప పెద్దమ్మ తల్లి మదేలయ్యా దేవాలయాల నిర్మాణం కొరకు 30 లక్షలతో ఆలయాలను స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ కింద నిర్మించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు. ఆలయాల నిర్మాణాన్ని శిల్పి వెంకటేశ్వర్లు నమూనాలను చిత్రీకరించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ ఉప సర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ్ వార్డు సభ్యులు కట్టమురళి మండ అశోక్ , బీసీ సంఘం నాయకులు బత్తిని శివశంకర్ గౌడ్ దుగ్యాల దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జయగిరి గ్రామంలో కెనడా అతిథుల సందడి



**హసన్‌పర్తి, జనవరి-05(ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామం లో సోమవారం రోజున కెనడా దేశానికి చెందిన అతిథులతో కళకళలాడింది. గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు నేతృత్వంలో గ్రామంలోకి వచ్చిన విదేశీయులకు సంప్రదాయ డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ సెంటర్లో ఆహ్వాన కార్యక్రమం నిర్వహించి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ కూడలి నుంచి ఎస్సీ కాలనీ నాలుగో వార్డులో బాలవికాస సాంఘిక సేవా సంస్థ, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బోరింగ్ వద్దకు పూల వర్షం కురిపిస్తూ ర్యాలీగా తీసుకెళ్లారు. అక్కడ గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు కెనడా నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు, అతిథులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాలవికాస సాంఘిక సేవా సంస్థ గ్రామాభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కెనడా దేశంలోని ఎకోలా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తమ పొదుపు ద్వారా గ్రామానికి బోరింగ్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే సేవా భావనను అలవర్చుకోవడం ఆదర్శప్రాయమని అన్నారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను అలవాటు చేసుకోవాలని సూచించారు.పూలమాల వేయడంలోని గౌరవార్థాన్ని విద్యార్థులకు వివరించిన సర్పంచ్, పాఠశాలలో పొదుపు పెట్టె ఏర్పాటు చేసి విద్యార్థులు జమ చేసే మొత్తానికి రెట్టింపు సహాయం చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రకటనకు గ్రామస్తులు, మహిళలు, విద్యార్థులు, విదేశీ అతిథులు బాలవికాస ప్రతినిధులు సర్పంచ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కెనడా సో పార్ సంస్థ డైరెక్టర్ శోభ, బాలవికాస సాంఘిక సేవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లతారెడ్డి, నీరుఉబోరింగ్ కార్యక్రమ అధికారి మధుసూదన్‌రెడ్డి, ఫీల్డ్ సమన్వయకర్త ప్రశాంత్, బాలవికాస ప్రతినిధి పోగుల రాజ్‌కుమార్, జయగిరి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, డప్పు కళాకారులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి హాస్టల్ విద్యార్థి పై దాడి చేసిన నిందితుడి అరెస్టు రిమాండ్‌కు తరలింపు

**తాగిన మత్తులో చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు**

**తప్పవు ఎస్సై : చింత రాజు**

**కొడకండ్ల, జనవరి 05 (ప్రజాజ్యోతి) :**
ఈనెల 1వ తేదీన ఎస్టీ హాస్టల్ విద్యార్థి ప్రభాకర్ పై దాడి చేసిన పాకాల గ్రామానికి చెందిన నిందితుడు బురుక నవీన్ (25) ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. తాగిన మత్తులో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ చింతరాజు హెచ్చరించారు.

## ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో విజేతలకు ఘన సన్మానం



**నెక్కొండ, జనవరి 05: (ప్రజాజ్యోతి)**
ఫోటోగ్రఫీ రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పలువురు ఫోటోగ్రాఫర్లు రాజకీయాల్లోనూ సత్తా చాటుతున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన ఫోటోగ్రాఫర్లను నెక్కొండ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఘనంగా సన్మానించారు. మండల పరిధిలో ఉప సర్పంచ్‌లుగా ఎన్నికైన ధారావత్ సుమన్, తేజావత్ వీరేందర్, భానోత్ సరిత రాములతో పాటు, వార్డు మెంబర్‌గా విజయం సాధించిన మౌటమ్ మౌనిక కృష్ణంరాజును అసోసియేషన్ సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వృత్తిని గౌరవిస్తూనే, ప్రజల మన్ననలు పొంది పదవులు చేపట్టడం ఫోటోగ్రాఫర్లందరికీ గర్వకారణమని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్ దొనికె రాజేందర్ ను కూడా అసోసియేషన్ ప్రత్యేకంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు బిర్రు వేణు, ఉపాధ్యక్షులు ఏకాంబరం, ప్రధాన కార్యదర్శి దేవేందర్, కోశాధికారి వినోద్ పాల్గొన్నారు. అలాగే సభ్యులు రత్నం, వెంకన్న, సారంగపాణి, శేఖర్, అశోక్, మధు, రమేష్, లింగు, రాంబాబు, సతీష్, ప్రవీణ్, సురేష్, గోపి తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హాస్టల్లు బస్టాండ్ కు దగ్గరలో ఉన్న వైన్ షాపులను వేరే చోటికి మార్చాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :**



కొడకండ్ల మండల కేంద్రంలోని ఎస్.టి.బాలుర వసతిగృహం, ఎస్సీ బాలుర వసతిగృహం, బీసీ బాలుర వసతిగృహంతో పాటు బస్టాండ్ కు దగ్గరలో ఉన్న రెండు వైన్ షాపులను వేరేచోటకు మార్చాలని కోరుతూ లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య వీరేష్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. హాస్టళ్లకు బస్టాండ్ కు దగ్గరలో వైన్ షాపులు ఉండటం వలన విద్యార్థుల చదువుపై ప్రభావం చూపటంతో పాటు, వారి మానసిక స్థితిపై ప్రభావం చూపుతుందని, బస్టాండ్ కు దగ్గరలో ఉండడం వలన ప్రయాణికులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై దృష్టి సారించి రెండు వైన్ షాపులను వేరేచోటకు మార్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు

# పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులకు రూ.2 లక్షల 75 వేల 600 అందజేత

**మొత్తం రూ. 4 లక్షల 24 వేల 500 అందిన ఆర్థిక సహాయం**

**గ్రామస్తులు, దాతలు, దయార్థ హృదయులకు ప్రత్యేక కృతజ్ఞతలు**



**చెన్నారావుపేట, జనవరి 5( ప్రజా జ్యోతి)**
పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ 3వ వార్డు వాసులు,దాతలు,దయార్థ హృదయులు ఫోన్ పే,గూగుల్ పే ద్వారా అందించిన మొత్తం 2 లక్షల 75 వేల 620 రూపాయలను ఆర్థిక సహాయంగా సోమవారం అందజేశారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన పల్లాటి సబిత విద్యుత్ షాక్ తో ఇటీవల మృతి చెందింది. ఆమె మృతితో ఇద్దరు చిన్నారులు దేవిక, సహస్రలు పెద్ద దిక్కును కోల్పోయారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి రూ.65 వేల 800, గ్రామ 3వ వార్డు వాసులు రూ.72 వేల 116, గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, దాతలు,దయార్థ హృదయులు, మిత్రులు, బంధువులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపిన 1 లక్ష 37వేల 704 రూపాయలు మొత్తం 2 లక్షల 75 వేల 620 రూపాయలను చిన్నారుల కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందించారు. ఇప్పటివరకు పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులు సహస్ర, దేవికలకు మొత్తం 4 లక్షల 24 వేల 500 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించినట్లు తెలిపారు.లింగాపురం గ్రామంలో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు ఆర్థిక సహాయం అందించారు.ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి వారి కుటుంబ సభ్యులు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సహకార బ్యాంకు సేవలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి

**రికార్డులను తనిఖీ చేసిన డీసీసీబీ ఏజీఎం మధు**



**నల్లబెల్లి, జనవరి 5( ప్రజా జ్యోతి):**
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ద్వారా రైతులకు, సామాన్య ప్రజలకు అందుతున్న వివిధ ఆర్థిక సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు ఏజీఎం ఎస్. మధు పిలుపునిచ్చారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని సహకార బ్యాంకును ఆయన సందర్శించి, బ్యాంకు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు బ్యాంకు ద్వారా పొందిన వ్యవసాయ రుణాలను గడువులోగా చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని మధు తెలిపారు. గడువు దాటిన తర్వాత చెల్లిస్తే 2 శాతం అదనపు వడ్డీ భారం పడటమే కాకుండా, సిబిల్ స్కోరు దెబ్బతిని భవిష్యత్తులో ఇతర బ్యాంకుల్లో రుణాలు పొందే అవకాశం కోల్పోతారని హెచ్చరించారు. ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలను ఆశ్రయించి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోవద్దని ఆయన రైతులకు హితవు పలికారు. సహకార బ్యాంకులో పొదుపుపై ఇతర బ్యాంకుల కంటే మెరుగైన వడ్డీ అందిస్తున్నట్లు ఏజీఎం వివరించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై గరిష్టంగా 8.40% వడ్డీ అందజేస్తున్నట్లు తెలిపారు. పీఎం సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన పథకాలు ఖాతాదారులందరికీ వర్తిస్తాయని పేర్కొన్నారు. కేవలం రూ. 500/- లతో ఖాతా ప్రారంభించవచ్చని, బ్యాంకులో లాకర్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని చెప్పారు.వ్యవసాయంతో పాటు పౌల్ట్రీ, నాటుకోళ్ల పెంపకం వంటి చిన్న తరహా పరిశ్రమలకు కూడా రుణాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ ఎండి. యాకూబ్ పాషా, నర్సంపేట బ్రాంచ్ మేనేజర్. విజయ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ టి. శోభన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

**తప్పులతడకగా ఓటర్ ముసాయిదా లిస్టు ఫోటోలు**

# సహా అఖిలపక్ష రాజకీయ పార్టీలకు అందించాలి

**జోగు ప్రకాష్ సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి**



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 ( ప్రజాజ్యోతి) :**
జనగామ మున్సిపాలిటీ పట్టణంలో 30 వార్డుల ఓటరు ముసాయిదా లిస్టు తప్పుల తడకగా ఉన్నదని సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ వివిధ రాజకీయ పార్టీల సమావేశం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పరిచారు. ఇందులో భాగంగా ఫోటో లేనటువంటి ఓటర్ లిస్ట్ ముసాయిదాను ప్రచురించారని, మున్సిపల్ కమిషనర్ దీనిని ఏది అడిగినా గవర్నమెంట్ ఏది చెబితే గది చేస్తాం అని నిర్లక్ష్య ధోనితో మాట్లాడడం ఏమిటి అని ప్రశ్నించారు. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ జనగామ పట్టణంలో మున్సిపాలిటీ 30 వార్డుల ఓటర్ లిస్టు తప్పులతడగగా ఉన్నది దీనిలో భాగంగా ఒక వార్డుకు సంబంధము లేకుండా మరొక వార్డు ఓట్లు నమోదు ఉన్నాయని, ఇది అధికారుల నిర్లక్ష్యం అని అన్నారు. పెంబర్తి షామీర్పేట ఓట్లు ఐదో వార్డ్ లో నమోదు కావడం అధికారుల నిర్లక్ష్యమని అన్నారు. ఇందులో భాగంగా ఒకటో వార్డు లో ఉన్నటువంటి బెత్లెహేపురం 107 ఓట్లు రెండో వార్డ్ లో ఉన్నవని, దానిని సవరించలేదని, మూడో వార్డులో పెంబర్తి రైల్వే గేటు దగ్గర ఉన్నటువంటి ఓట్లు మూడో వార్డులో వచ్చినయని, ఐదో వార్డ్ లో శామీర్పేట ఎనిమిదో వార్డు సంబంధించిన ఓట్లు ఉన్నవని, 30వ వార్డులో అధికమైనటువంటి ఓట్లు ఉన్నాయని, అధికారుల తప్పిదముతో ఇలా ఉన్నయని వీటిని సవరించాలని, ఫోటో కలిగినటువంటి ఓటర్ లిస్టు రాజకీయ పార్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులకు ప్రజలకు అనుసంధానంగా ఉన్నవివిధ రాజకీయ పార్టీల వారిని కలుపుకొని వార్డులలో ఓటర్ లిస్టును సవరించాలని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనవలసినటువంటి అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ లేకపోవడం ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఒక వార్డు ఓట్లు ఒక వార్డులో చేర్చడం వలన రిజర్వేషన్ ప్రక్రియ మారిపోతుందని, దీనితోపాటు నష్టం జరిగే అవకాశం ఉన్నదని దీన్ని సవరించాలని వారు అన్నారు. లేకపోతే అఖిలపక్ష పార్టీలను కలుపుకొని ఆందోళన చేపడుతామని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సభ్యులు బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, ఎండి అజారుద్దీన్ నాయకులు పురుషుల కుమార్ పాల్గొన్నారు.

# సీఎం క్రీడా పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,జనవరి 5.**
సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీ.ఎం క్రీడా కప్ పోటీలు నిర్వహణపై ఎంపీడీఓలు, ఎంఈఓలు, ఫిజికల్ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం క్రీడా పోటీలు గ్రామ స్థాయిలో ఈ నెల 17వ తేదీ 22వ తేదీ వరకు, మండల స్థాయిలో ఈ నెల 28 నుండి 31వ తేది వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10వ తేదీ నుండి 14వ తేది వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26వ తేదీ వరకునిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో జరిగే ఈ సీఎం కప్ క్రీడా పోటీలలోసబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాల బాలికలకు, పురుషులు స్త్రీలకు ఖో ఖో, కబడ్డీ వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో క్రీడా కారులు పాల్గొనేలా గ్రామస్థాయి వరకు ప్రజలకు సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈనెల 8, 9 తేదీలలో అన్ని మండలాల్లో టార్చ్ రిలే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎంపీడీవోలను, ఎంఈఓ లను, పిడీలను ఆదేశించారు. క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా నమోదైన వారు మాత్రమే క్రీడా పోటీల్లో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఒఒఒ.యోస్ట్ర్.వశ్రీఖఅ-స్త్రుఖఆ.స్త్రశీజ.ఆఅ లో ఆన్లైన్ లో రిజిష్టర్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విజయలక్ష్మి, యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, యువజన సర్వీసులు శాఖ సిబ్బంది శివ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులా పై అమెరికా దురాక్రమణ దాడిని ఖండించాలి

## సిపిఎం మండల శాఖ

**పాలకుర్తి జనవరి 05/ ప్రజా జ్యోతి**
వెనిజులా లోని వివిధ ప్రదేశాలపై అమెరికా దురాక్రమణ దాడిని ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కమిటీ సభ్యులు సోమసత్యం కోరారు.సోమవారం మండలం లోని బొమ్మెర గ్రామంలో వెనిజులా పై అమెరికా దాడిని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వెనిజులా పై అపార మైన చమురు నిల్వలను దోచుకునేందుకు అమెరికా వెనిజులా పై దాడి చేసి దేశ అధ్యక్షుడిని నిర్బంధించడం దుర్మార్గం అన్నారు. అమెరికా దుర్మార్గపు దాడిని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. అమెరికా సామ్రా జ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వాపక్షనేత మధురోకు ప్రజలంతా అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వెనిజులా దేశంలో తమరు నిలువలపై అమెరికా దోచుకోవడం కోసం కుట్ర చేసి మారక ద్రవ్యాల పేరుతో వెనిజులా దేశం పై తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. మూడో ప్రపంచ దేశమైన వెనిజులాపై అమరిక సామ్రాజ్యవాద కుట్రలు ఖండిస్తున్నామని,ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశ అధ్యక్షుడు పై వారి కుటుంబం పై ఇలాంటి బెదిరింపులు అరెస్టు చేయడం దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంఘించడమే అవుతుంద న్నారు.వెనిజాల ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో



అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ న్యాయ సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులేనని చమురు వంటి సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్ర వేసి అరెస్ట్ చేయాలనుకోవడం మధుర పై వ్యక్తిగత దాడులు మాత్రమే కాదు అని ఇది మొత్తం వెనిజాల ప్రజలపై వారి స్వతంత్రం పై హక్కుల పై దాడి అని అభివర్ణించారులిఇలాంటి చర్యలు వెనిజాల ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవన్నారు లిసామ్రాజ్యవాద దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిలిచే వెనిజాల ప్రజల పోరాటానికి అందరూ మద్దతు ఇవ్వాలని అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలన్నారులిఈ కార్యక్రమంలో సోమన్న, నాగమ్మ, లక్ష్మ, అచ్చ, యాకయ్య, పిచ్చయ్య, సోమన్న, లచ్చయ్య, కుమారస్వామి, పుల్లయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# వాటర్ ట్యాంక్ మరమ్మతు చేయించిన సర్పంచ్ రమ్య



**వెంకటాపురం,జనవరి 5 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం విఆర్ పురం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజులుగా వాటర్ ట్యాంక్ కింది భాగంలో పైప్ లైన్ పగిలిపోయి వాటర్ ట్యాంక్ లోకి నీళ్లు వెళ్లకపోవడంతో ఆ ప్రాంతంలో మంచినీటి సమస్య ఏర్పడింది.అక్కడి ప్రజలు సర్పంచ్ డి రమ్య దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ సంబంధిత మిషన్ భగీరథ జే.ఈ శ్రీనివాస్ తో మాట్లాడి ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంకు వద్ద ఉన్న సమస్య ఏంటి అనేది తెలుసుకుని అక్కడున్నటువంటి స్థానికుల సమాచారం మేరకు వాటర్ ట్యాంక్ కింద భాగంలో ఏదైతే పైప్ లైన్ పగిలిపోయిందో దానిని మరమ్మతులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేందర్,పంచాయతీ సిబ్బంది బి సతీష్,ఎస్ వెంకటేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదల జీవితాలను చిద్రం చేస్తున్న

# గుడుంబా మహమ్మారీని అరికట్టాలి

**రాయపర్తి జనవరి 5 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మేజర్ గ్రామపంచాయతీ లో పేదల బతుకులు నాశనం చేస్తున్న గుడుంబాను అరికట్టాలని కోరుతూ స్థానిక యువత సోమవారం పాలకవర్గానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వీర్యం అయిపోతున్నారని చిన్న వయసులోని మరణిస్తున్నారని దీంతో వారి కుటుంబాలు నాశనమైతున్నాయని, మహిళలు చిన్న వయసులోనే వితంతువులుగా మారుతున్నారని, తల్లిదండ్రులు దిగిన పిల్లలు చనిపోతే దిక్కుతోచక బిక్కు బిక్కు మంటూ ఉన్నారని వారిని పోషించే వారు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, పచ్చని సంవత్సరాల్లో చిచ్చు పెడుతున్న గుడుంబా మహమ్మద్ ని గ్రామంలోకి రాకుండా నిషేధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అయిత సంపత్ మాజీ ఉప సర్పంచ్ మహమూద్, యువజన సంఘం నాయకులు నరేష్, రఘువరన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.ద

# గ్రామపంచాయతీల్లో ప్రధాని మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి

## బీజేపీ నాయకుల డిమాండ్



**నల్లబెల్లి, జనవరి 5( ప్రజా జ్యోతి):**
ప్రతి గ్రామపంచాయతీలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. నల్లబెల్లి బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సూపర్డెంట్ ఆబిద్ అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 14వ, 15వ ఆర్థిక సంఘ నిధుల ద్వారానే ప్రధానంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేస్తున్న విధంగానే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను కూడా ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాలని కోరారు.లేనిపక్షంలో మండల పార్టీ ఆధ్వర్యంలో తామే స్వయంగా ప్రతి గ్రామపంచాయతీలో ప్రధాని మోడీ ఫోటోలను ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు, వల్లే పర్వతాలు, మండల నాయకులు మురికి మనోహర్, ఓడెల అశోక్, ఊటుకూరి చిరంజీవి, తిమ్మాపురం శివ, కొండ్లె రమేష్, గుండెబోయిన నవీన్, జన్ను మధు, ఈర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులను

# ప్రారంభించిన సర్పంచ్

**టేకుమట్ల జనవరి 5 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల మండలంలోని ఆరెపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సోమవారం స్థానిక సర్పంచ్ కుర్రె మల్లయ్య ఉపాధి హామీ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినారు. వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సకాలంలో పనులకు హాజరై కొలతల ప్రకారం పనిచేసి సరైన లబ్ది పొందాలని సర్పంచ్ తెలిపారు.ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.మండలంలోని ఆరెపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా అందరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి నిమ్మల భిక్షపతి, ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత సాహిత్య వేగుచుక్క ముక్తా సాళ్వేకు ఘన నివాళి

**బ్రాహ్మణాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత**

**డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**



**హసన్‌పర్తి, జనవరి-05(ప్రజాజ్యోతి):** భారతదేశంలో తొలి దళిత మహిళా రచయిత్రిగా, దళిత స్త్రీవాదానికి దిశానిర్దేశం చేసిన మహనీయురాలు ముక్తా సాళ్వె అందించిన ఉద్యమ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ముందుకు సాగాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. దళిత జాతులపై కొనసాగిన అణచివేతలు, అన్యాయాలు, బ్రాహ్మణాధిపత్యానికి వ్యతిరేకంగా ధైర్యంగా గళమెత్తిన వీర వనితగా ముక్తా సాళ్వె చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. సోమవారం హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో ముక్తా సాళ్వె 185వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని పుణే పట్టణం గంజ్‌పేట్ ప్రాంతంలో లాహుజీ వంశంలో 1840 జనవరి 5న జన్మించిన ముక్తా సాళ్వె 19వ శతాబ్దంలోనే దళిత విద్య, మహిళా హక్కుల కోసం పోరాటానికి పునాది వేశారని తెలిపారు. మహిళల హక్కులు, గౌరవం, విద్య ప్రాముఖ్యతను తన రచనల ద్వారా సమాజానికి చాటి చెప్పిన మహిళా వ్యాసకర్తగా ముక్తా సాళ్వె నిలిచారని, పాఠశాలకు వెళ్లిన తొలి దళిత బాలికగా ఆమె దళిత సమాజానికి మార్గదర్శకురాలిగా మారారని అన్నారు. సావిత్రిబాయి ఫూలే, మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన దళిత రచయిత్రిగా ముక్తా సాళ్వె సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థి ఉద్యమ నాయకులు తాళ్లపెల్లి నరేష్, యండి రహమాన్, తెలంగాణ ఉద్యమకారుల సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకులు పెండ్యాల సుమన్, సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర నాయకులు_డల ప్రసాద్, ఎస్ఎస్ఎఫ్ నాయకులు చార్వాక, కవిత, సరిత, డిబిఎఫ్ నాయకులు కృష్ణ, కిరణ్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్



**పాలకుర్తి జనవరి 05 / ప్రజాజ్యోతి**

మండలంలోని తొర్రూర్, శాతాపురం గ్రామపంచాయతీలో గెలుపొందిన సర్పంచ్ పసులాది యాకస్వామి,లోనే శ్రీనివాస్ లతో ఉపసర్పంచులు వార్డు మెంబర్లు గోనె కిరణ్, పసులది యాకయ్య బక్క అనిత నాగేష్ గుగులోతు రజిత జలంధర్ లను సోమవారం జనగామ రూటు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తొర్రూర్ దుర్గమ్మ ఆలయ ఆవరణలో సోమవారం ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆటో యూని యన్ అధ్యక్షులు గిరగాని రవి గౌడ్, కార్యదర్శి కసిరబోయిన నరేష్, కోశాధికారి పసులాది శంకర్ లతోపాటు మాజీ అధ్యక్షులు గోనె మహేందర్, మామిడాల కర్ణాకర్, గుగులోతు బాలు, పులి భాస్కర్, అంగడి నర్సయ్య లతోపాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 5 (ప్రజాజ్యోతి ):** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# వాహనం ఢీకొని ఆరు మేకల మృతి



**నల్లబెల్లి, జనవరి 5( ప్రజా జ్యోతి):**

నల్లబెల్లి మండల పరిధిలోని బిల్లా నాయక్ తండా శివారులో సోమవారం రాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఆరు మేకలు మృత్యువాత పడ్డాయి. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. తండాకు చెందిన మాలోత్ శర్మ రోజూలాగే అడవిలో మేకలను మేపుకొని రాత్రి సమయంలో ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో శివారు ప్రాంతంలోకి రాగానే, అతివేగంగా వచ్చిన ఓ గుర్తుతెలియని వాహనం మేకల మందపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆరు మేకలు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. సమాచారం అందుకున్న నల్లబెల్లి ఎస్సై వడిచర్ల గోవర్ధన్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఉన్నట్లుండి జీవనాధారమైన మేకలు మృతి చెందడంతో బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నాడు.

# టీఎన్జీవోల నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్




**కరీంనగర్ టౌన్, జనవరి 5 (ప్రజాజ్యోతి):** టీఎన్జీవోల క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. కలెక్టర్ పమేలా సత్పతికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, నాలుగో తరగతి ఉద్యోగులు సహా ఉద్యోగ వర్గాలన్నిటికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో ఉద్యోగులు మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంఘము లక్ష్మణరావు, టిజీఓల అధ్యక్షఉకార్యదర్శులు మడిపల్లి కాళీ చరణ్, అరవింద్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, హరికృష్ణ, గూడ ప్రభాకర్ రెడ్డి, సందీప్ రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగార రమేష్, పోలు కిషన్, నాగరాజు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షఉకార్యదర్శులు మారుపాక రాజేష్ భరద్వాజ్, సుమంత్రావు వాస్తవిక గౌడ్, శ్రీమాన్ రెడ్డి, శారద, సబితా, సునీత, సరిత, హరిప్రియ, శైలజ, సుస్మిత, గోవింద పతి శ్రీనివాస్, లవ కుమార్, కమలాకర్, కొండయ్య, అఫ్జర్, కడియం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, గిరిధర్ రావు, ఏవి రాజేశ్వరరావు వంశీ భీమ్రావు, కర్ణాకర్, రాజ మల్లయ్య, నారాయణ, పాండు, పవన్, లైసెన్స్ సర్వేయర్లు జగన్ తదితరులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

**జగిత్యాల టౌన్, జనవరి 05,ప్రజాజ్యోతి**

ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా అని సమాజంలో ఉన్న ప్రజా సమస్యలను పత్రికల ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్ పాల్గొన్నారు.